# రాష్ట్రస్థాయి ఫిస్ట్ బాల్ ఛాంపియన్స్ గా హైదరాబాద్ మెదక్

రాష్ట్రస్థాయి ఫిష్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభిస్తున్న ఫిస్టుబాల్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 24, నవంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :04



## పేదల సొంతింటి కల నెరవేర్చడమే

# కాంగ్రెస్ లక్ష్యం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఊరెళ్ళ వార్డులో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే

చేవెళ్ల నవంబర్ 23(ప్రజా జ్యోతి): ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ళ వార్డులో ఏర్పుల ఉష అశోక్ కు ప్రభుత్వం తరఫున ఇందిర మ్మ ఇల్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఇంటి స్థలాలు ఉన్నవారందరికీ మొదట విడతలో ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని

# ఆడపడుచుల ఆత్మగౌరవం కాపాడడానికే ఇందిరమ్మ చీరల పంపిణీ



- మండల పరిధిలోని నాగసముందర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ,
- కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం,
- ప్రతి మహిళకు చీర అందేలా బాధ్యత తీసుకుంటాం
- వికారాబాద్ నియోజకవర్గం మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ లాల్ హమ్మద్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేష్

ధారూర్ నవంబర్ 23( ప్రజా జ్యోతి )మహిళల అత్మ గౌరవాన్ని కాపాడడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని వికారాబాద్ నియోజకవర్గం మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ లాల్ హమ్మద్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేష్ అన్నారు. ఆదివారం నాడు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచుల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ఇందిరా మహిళా శక్తి పథకంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని ఇచ్చిన చీరలలో

# నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో కట్ట థామస్ సార్ కళాశాల ఏర్పాటు

రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు




## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే

# ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



## ఆర్థిక ఫలితాలు ప్రకటించిన రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్

**హైదరాబాద్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :** రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ గత సెప్టెంబర్ 30 తో ముగిసిన త్రైమాసికం, అర్ధ సంవత్సరానికి దాని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత ఆర్థిక ఫలితాలు బలమైన కార్యాచరణ వేగాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపింది. ఈ సందర్భంగా హెూల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ మాట్లాడుతూ కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయం రూ. 11,105.82 లక్షలుగా ఉందని, మొత్తం ఆదాయం రూ. 11,431.25 లక్షలకు చేరుకుందన్నారు. ఈ త్రైమాసికంలో పన్నుకు ముందు రూ. 1,043.69 లక్షలు, పన్ను తర్వాత రూ. 862.34 లక్షల లాభం నమోదైనట్లు చెప్పారు. రెమీడియం లైఫ్‌కేర్ ఇటీవల బోర్డులో రాంభజన్ విశ్వకర్మ, విఘ్నేష్ లక్ష్మణ్ గావ్డే నియామకంతో దాని నాయకత్వ నిర్మాణాన్ని బలోపేతం చేసిందన్నారు.

## 'రన్ థాన్-2025'ను నిర్వహించిన ఎక్స్.ఎల్.ఆర్.ఐ -హైదరాబాద్‌లో అతిపెద్ద కార్పొరేట్ రన్నింగ్ ఈవెంట్



**హైదరాబాద్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :** డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా, ఎక్స్.ఎల్.ఆర్.ఐ హైదరాబాద్‌లో అతిపెద్ద కార్పొరేట్ రన్నింగ్ ఈవెంట్‌లలో ఒకటైన ఎక్స్ ఎల్ 'రన్ థాన్-2025'ను నిర్వహించింది. ఈ పరుగును ఎక్స్.ఎల్.ఆర్.ఐ పూర్వ విద్యార్థి(1988 బ్యాచ్), 70కి పైగా అంతర్జాతీయ మారథాన్‌లలో అనుభవజ్ఞుడైన డాక్టర్ హరిహరన్, ఎక్స్.ఎల్.ఆర్.ఐ గ్లోబల్ ప్రెసిడెంట్ రణవీర్ సిన్హా అలుమ్ని అసోసియేషన్ తో కలిసి ప్రారంభించారు. ఈ పరుగు ద్వారా వచ్చే ఆదాయం పేద వ్యక్తుల కోసం ఉచిత విద్యా కార్యక్రమాలకు మద్దతు ఇస్తుందని అన్నారు. గత సంవత్సరం నుండి దేశ వ్యాప్తంగా నిర్వహించిన పది రన్ థాన్‌లలో తాము చూసిన అత్యధిక భాగస్వామ్యం ఇదేనని, హైదరాబాద్ రన్నర్ల శక్తిని, ఎక్స్.ఎల్.ఆర్.ఐ అలుమ్ని యొక్క హైదరాబాద్ చాప్టర్ నాయకత్వాన్ని రణవీర్ సిన్హా ప్రశంసించారు. ఇలాంటి ఈవెంట్స్ ద్వారా కార్పొరేట్, ప్రజా చేరువలో హైదరాబాద్ చాప్టర్ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూనే ఉందని తెలిపారు.

## మద్యం దుకాణం అయితే నిరాహార దీక్ష తప్పదు మహిళల ఖబర్దార్ హెచ్చరిక




**సికింద్రాబాద్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి ):** సికింద్రాబాద్ సవరాల బస్తి నివాస ప్రాంతంలో మద్యం దుకాణం ప్రారంభించే ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. నివాసాలు, స్కూల్‌కు వెళ్లే చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు నిరంతరం ఈ మార్గం గుండా ప్రయాణించే పరిస్థితిలో ఇక్కడ మద్యం దుకాణం స్థాపన అసలు సమంజసం కాదని మహిళలు స్పష్టం చేశారు. మద్యం దుకాణం వల్ల మద్యం సేవించిన వ్యక్తులు మహిళలు, చిన్నపిల్లల పట్ల అసభ్య ప్రవర్తనకు దిగే ప్రమాదం ఉందని, ఏదైనా అనర్థం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని మహిళలు అధికారులను నిలదీశారు. ఈ వ్యతిరేకత పై మోహన్‌రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు రాళ్లబండ విష్ణు చారి, స్థానిక కార్పొరేటర్ సామల హేమ తో కలిసి మహిళలు రోడ్డు పై ధర్నాకు దిగారు. ఈ విషయం పై ఎక్సైజ్ అధికారులకు, పోలీసులకు స్థానికులు ఫిర్యాదులు కూడా సమర్పించారు. నివాస ప్రాంతంలో మద్యం దుకాణానికి అనుమతి ఎలా ఇస్తారో ప్రశ్నించిన మహిళలు, ఒకవేళ దుకాణం ప్రారంభిస్తే పెద్ద ఎత్తున మహిళలతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగతామని హెచ్చరించారు. మద్యం దుకాణాల కారణంగా ఎన్నో ప్రాణాలు కోల్పోయిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేశారు. స్థానికుల తీవ్ర వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని, సవరాల బస్తిలో ప్రతిపాదిత మద్యం దుకాణాన్ని వెంటనే రద్దు చేయాలని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- ఊరెళ్ళ వార్డులో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే**







**చేవెళ్ల నవంబర్ 23(ప్రజా జ్యోతి):** ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ళ వార్డులో ఏర్పుల ఉష అశోక్ కు ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఇంటి స్థలాలు ఉన్నవారందరికీ మొదట విడతలో ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ఊరెళ్ళ గ్రామం మాజీ సర్పంచ్ జహంగీర్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, పడాల ప్రభాకర్, శివకుమార్ గుప్తా, నడిమొల్ల శంకర్, సతీష్, నాలోల్ల యాదగిరి, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, యాదయ్య, మాల దేవేందర్, రంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫిస్ట్ బాల్ ఛాంపియన్స్‌గా హైదరాబాద్ మెదక్



రాష్ట్రస్థాయి ఫిష్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభిస్తున్న ఫిస్టుబాల్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్

**బోయినపల్లి, నవంబర్ 23. (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 9వ రాష్ట్రస్థాయి ఫిస్ట్‌బాల్ ఛాంపియన్ ఛాంపియన్స్ గా బాలికల విభాగంలో మెదక్ బాలుర విభాగంలో హైదరాబాద్ జిల్లా నిలిచారు. ఆదివారం బోయినపల్లిలోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఎస్‌వీవీఎస్ స్కూల్, బోయినపల్లి లో తెలంగాణ ఫెస్టివల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జరిగాయి . ఈ క్రీడల్లో రాష్ట్రానికి చెందిన 9 జిల్లాల బాలబాలికల జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ శ్రీ జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రస్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన అభినందించారు అనంతరము ఆయన మాట్లాడుతూ ఫిస్ట్ బాల్ క్రీడ అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గత ఐదు సంవత్సరాలుగా ఈ క్రీడకు ఆదరణ పెరిగిందని తెలిపారు. ఈ పోటీలలో బాలికల విభాగంలో మెదక్ జిల్లా ఛాంపియన్ గా నిలవగారెండవ స్థానంలో హైదరాబాద్ మూడవ స్థానంలో రంగారెడ్డి జిల్లా నిలిచింది .బాలుర విభాగంలో హైదరాబాద్ జిల్లా ఛాంపియన్స్ గా నిలవగా రెండవ స్థానంలో నిజామాబాద్. మూడవ స్థానంలో భువనగిరి జిల్లా తెలిసింది ఈ నేపథ్యంలో జంపాల ప్రతాప్ విజేతలకు ట్రాఫిలను అందజేసి వారిని అభినందించారు. కార్యక్రమంలో వెంకట్ పవన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# అపురూపంగా నవజ్యోతి హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**
**పూర్వ విద్యార్థుల కలయిక తీపి జ్ఞాపకాలు మోసుకొస్తుందన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 23(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పట్వారీ నగర్లో ఉన్న నవజ్యోతి హై స్కూల్ 40 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా... వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా... పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ...పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. విద్యార్థులు తీపి జ్ఞాపకాలు పంచుకునేందుకు... ఒకరికి ఒకరు చేదోడుగా ఉండేందుకు పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు చక్కటి వేదికలుగా నిలుస్తాయని...నలభై ఏళ్లుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు నవజ్యోతి పాఠశాల యాజమాన్యంను అభినందిస్తూ...శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమ్మేళనంలో నవజ్యోతి పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నో ఏళ్ళ తర్వాత కలిసిన తమతోటి విద్యార్థులను చూసి ఆనందాశ్చర్యలను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నవజ్యోతి విద్యా సంస్థల చైర్మన్ మలిరెడ్డి ఇందిరా రవీందర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్లు రూపాంజలి, ఆదిత్య కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెసోనేన్స్ జూనియర్ కళాశాల వేడుకలో జెడి లక్ష్మీనారాయణ

## - మెగా రెసోఫాస్ట్ నగరంలోని 50 పైగా కేంద్రాలలో నిర్వహణకు సన్నాహాలు






**శేరిలింగంపల్లి,నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** రెసోనెన్స్ జూనియర్ కళాశాలలు ,పాఠశాలలతో కూడిన రెసోనెన్స్ గ్రూప్ హైదరాబాద్‌లో ఒక విశిష్ట వేడుకను నిర్వహించింది. ఈ వేడుకకు మాజీ జేడీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతిభను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో రెసోనెన్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో డిసెంబర్ 14వ తేదీన నిర్వహించ తలపెట్టిన అతిపెద్ద ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష మెగా రెసోఫాస్ట్ కు ఆయన చేతుల మీదుగా శ్రీకారం చుట్టారు. ఈ ప్రతిభా పరీక్ష నగరంలోని 50 పైగా కేంద్రాల్లో నిర్వహించనున్నారు. ఐదు నుంచి పదకొండో తరగతి విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు. ఈ పరీక్ష లక్ష్యం విద్యార్థుల ప్రతిభను గుర్తించడం,వారి బలాన్ని పెంపొందించడం, విద్యా, పోటీ పరీక్షల్లో విజయానికి దారి చూపడం లక్ష్యం. ఈ పరీక్షలో అత్యుత్తమంగా నిలిచిన విద్యార్థులకు ఉచిత విద్య అందించబడుతోంది. రూ. 100 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లు,టాప్ ర్యాంకర్లకు 100 ట్యాబ్‌లు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్య అనేది ప్రగతిశీల సమాజానికి వెన్నెముక అన్నారు. ఈ పరీక్షను నిజంగా ప్రభావవంతంగా చేసేది ఏమిటంటే, విద్యార్థులు తమ స్థానం ఏమిటో తెలుసుకోవడానికి,బలాలను గుర్తించడానికి,ప్రారంభ దశలోనే విద్యా పునాదులను బలోపేతం చేయడానికి ఇది ఒక అవకాశాన్ని ఇస్తుందన్నారు. విద్యార్థులు రాణించడానికి ప్రేరణ గా నిలిచే మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్‌లు, రివార్డుల ద్వారా మెగా రెసోఫాస్ట్ పిల్లల అభ్యాస ప్రయాణాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందన్నారు. మన గణిత ప్రతిభ భారతాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టిందన్నారు. ఇది మన గొప్ప బలాలలో ఒకటన్నారు. ప్రపంచంలో ఉన్న మైక్రోసాఫ్ట్,అమెజాన్,గూగుల్ వంటి ప్రముఖ సంస్థలను నడిపిస్తున్న భారతీయ ప్రతిభకు గణితం పునాది అన్నారు. శతాబ్దాల క్రితమే ఆర్యభట, భాస్కరాచార్యులు వంటి మహనీయులు గణితానికి అద్భుతమైన పునాదులు వేశారన్నారు. వీళ్లు ప్రపంచానికి అమూల్యమైన జ్ఞానాన్ని అందించారన్నారు. ఈ ప్రతిభను మరింత వెలికి తీయడానికి, అభివృద్ధి చేయడానికి ఈ ప్రతిభ పరీక్షకు రెసోనెన్స్ పూనుకుందమ్నారు. ఈ పరీక్ష ప్రతి విద్యార్థిలో సహజంగా ఉన్న గణిత ప్రతిభను బయటపెట్టే అవకాశం ఇస్తుందన్నారు. ఎంతో ఖ్యాతి పొందిన మహా ప్రతిభాశాలి శ్రీనివాస రామానుజన్ను భారతదేశం అందించిందన్నారు. విజన్, క్రమశిక్షణ,కృషి ఉంటే మీలో ప్రతి ఒక్కరూ అసాధారణ విజయాలు సాధించగలరన్నారు. ఒక పిల్లవాడు గణితంలో బలంగా మారితే,మిగతా అన్ని విషయాలు సులభమవుతాయని చెప్పారు. ఎందుకంటే, గణితం స్పష్టత, తర్కం, క్రమబద్ధతను పెంచుతుందన్నారు. ఒకప్పుడు గణితం నాకు చాలా కఠినమైన విషయం. కానీ 6వ తరగతిలో ఒక గురువు గణితాన్ని అద్భుతంగా, సాధారణ జీవితానికి అన్వయించి చెప్పిన విధానం వల్ల నా జీవితమే మారిపోయింది. అప్పటి నుంచి వెనుదిరిగి చూడలేదు' అని తెలిపారు. స్కూల్‌లోనే కాదు, ఇంటర్‌లో కూడా వందకు వంద సాధించానన్నారు. గణితంపై పట్టు సాధిస్తే అనేక రంగాల్లో అగ్రస్థానం పొందడానికి అవసరమైన పునాదిని నిర్మించినట్టేనని పేర్కొన్నారు. విద్యార్థులుగా జీవితంలో మూడు గొప్ప లక్ష్యాలు పెట్టుకోవాలన్నారు. అవి..తల్లిదండ్రులు గర్వపడేలా ఉండడం, ఏదో ఒక రోజు మీ కాలేజీకి చీఫ్ గెస్ట్‌గా తిరిగి వెళ్లడం, మీ సంతకాన్ని ఆటోగ్రాఫ్‌గా మార్చడం అన్నారు. ఈ మూడు లక్ష్యాలు సాధిస్తే భారత్ ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా ఎదుగుతుందన్నారు. ఇదే విషయాన్ని మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విశ్వసించారని తెలిపారు. రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు, ఆయన బృందం దార్శనికతను అభినందించారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సమగ్ర అకడమిక్ వ్యవస్థ, విద్యార్థి కేంద్రీకృత బోధనా పద్ధతుల ద్వారా ప్రతిభను వికసింప చేయడం మా లక్ష్యమన్నారు. ఈ ప్రతిభా పరీక్ష మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. హైదరాబాద్‌లోని ప్రతి విద్యార్థిని చేరుకోవడం, ప్రతిభను గుర్తించడం తమ ధ్యేయమన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయసేనారెడ్డి గారు మరియు మాజీ కాలనీ అధ్యక్షులు గోగిరెడ్డి అంజిరెడ్డి మరియు మద్ది కర్ణాకర్ రెడ్డి గోగు శేఖర్ రెడ్డి కొండల్ రెడ్డి పురుషోత్తం రెడ్డి గారు రూ షేందర్ ముదిరాజ్ విక్రం రాజు రాజేష్ యాదవ్ గారు, టిఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ ముడుపు రాజిరెడ్డి గారు మొదలగువారు కలవడం జరిగింది..

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం ఖాన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**కుత్బుల్లాపూర్ నవంబర్ 23(ప్రజా జ్యోతి)**

125 – గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఏ కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం ఖాన్ గత కొన్ని రోజుల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకోగా ఇంబ్రహీంఖాన్ ను వారి నివాసంలో పరామర్శించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు. ఇబ్రహీంఖాన్ ను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తో పాటుగా కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ కు చెందిన పలువురు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా బొంగు వెంకటేష్ గౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**ఎల్ బి నగర్ నియోజకవర్గానికి చెందిన బొంగు వెంకటేష్ గౌడును తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తు ఉత్తర్వులు జారి చేశారుజిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తానని బిసిలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అధికారాన్ని ఫలాలను అందిపుచ్చుకునేవిధంగా ప్రయత్నం చేస్తానని తెలంగాణ రాజ్యాధికా పార్టీని జిల్లాలో సంస్థగత దిశగా తీసుకెళ్లెవిధంగా క్రుషి చేస్తానని అన్నారు. బిసిల హక్కులకోసం ఉద్యమించి బిసి కులాలను సంఘటితం చేసి రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. నా నియమాపకానికి సహకరించిన జిల్లా ఇన్చార్జ్ హరి శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ జిల్లా సహాయ కార్యదర్శి కోట్ల వాసుదేవ్ తదితరులకు క్రుతజ్ఞతలు తెలిపారు.

## ఫ్రీ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ




**కుత్బుల్లాపూర్ నవంబర్ 23(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్పల్లి డబుల్ బెడ్రూం సముదాయంలో ఏబి హాస్పిటల్ మరియు నిత్య సాయి చారిటబుల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసుకున్న ఫ్రీ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రతిఒక్కరు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ పద్మా రావు, తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్ రావు, మునిసిపల్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, దుండిగల్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, మరియు డాక్టర్ రఘు, హేమా రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ నవంబర్ 23(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్పల్లి లోని గాయత్రి మెడోస్ లో శంకర్ స్వామి వారు ఏర్పాటుచేసినటువంటి అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భారత్ కుమార్ మరియు నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన సమావేశం.

**సమావేశంలో పాల్గొన్న బోయినపల్లి పోలీస్ సిబ్బంది.**
**సైబర్ నేరాలకు అప్రమత్తంగా ఉండాలి: బేగంపేట్ ఏసిపి గోపాలకృష్ణమూర్తి**





**బోయినపల్లి, నవంబర్ 23. (ప్రజా జ్యోతి) :** బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భావన కాలనీ సమావేశ మందిరంలో హైదరాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న "జాగృతి హైదరాబాద్ %–% సురక్షిత్ హైదరాబాద్" కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్త్‌జోన్ బేగంపేట్ ఏసిపి గోపాలకృష్ణమూర్తి, బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజ్ ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ మోసాల నివారణపై విపులంగా సూచనలు అందించారు. కార్యక్రమానికి వ్యాపారవేత్తలు, కాలనీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, బస్తీవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఏసిపి గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూఅపరిచిత ఫోన్ కాల్స్‌కు స్పందించే ముందు రెండు సార్లు ఆలోచించాలని, తెలియని యాప్‌లు డౌన్‌లోడ్ చేయరాదని, సందేహాస్పద లింకులను క్లిక్ చేయకూడదని హెచ్చరించారు. ఓటీపీ, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి డిఐ అవినాష్, శివశంకర్, గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ పికిల్‌బాల్ లీగ్-25 హైదరాబాద్ రాయల్స్ జట్టు ప్రకటన



**హైదరాబాద్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :** ఇండియన్ పికిల్‌బాల్ లీగ్(ఐబీపీఎల్–2025) సీజన్ కోసం హైదరాబాద్ రాయల్స్ తమ జట్టును ఆదివారం టైమ్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ జైన్ ప్రకటించారు. బెన్ న్యూవెల్, మేగన్ ఫడ్జ్, దివ్యాంశు కటారియా, స్నేహల్ పాటిల్, తేజస్ గులాటీ, శ్రేయ చక్రవర్తి లను ఎంపిక చేసినట్లు తెలిపారు. టైమ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో, ఇండియన్ పికిల్‌బాల్ అసోసియేషన్(ఐపీఏ) గుర్తింపుతో జరుగుతున్న ఈ లీగ్ డిసెంబర్ 1 నుంచి 7 వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలోని కేడీ జాదవ్ ఇండోర్ హాల్‌లో జరగనుందని హైదరాబాద్ రాయల్స్ ప్రెసిడెంట్ ఆదిత్య రామకృష్ణన్ తెలిపారు. ఈ జట్టును ఒపెరామ్ వెంచర్స్ యజమానులు జి. ఆర్. కె. సి. రెడ్డి, అనుభవ్ త్యాగి నడిపిస్తున్నట్లు తెలిపారు.

# బోయినపల్లి శివనగర్‌లో సత్యసాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా

**సేవా మార్గం అనుసరించాలని పిలుపునిచ్చిన జంపన ప్రతాప్.**



**బోయిన్ పల్లి నవంబర్ 23. (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి శివనగర్‌లోని సత్య సాయి బాబా మందిర్‌లో ఆదివారం సత్య సాయి బాబా జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతా ప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. "సర్వమతాల సారమే ప్రేమ. ప్రేమ, సేవ మంత్రమే సత్య సాయి బాబా బోధనలు. ఆ యన సూచించిన సేవా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలి" అని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా సత్య సాయి సేవా సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయప్రసాద్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతా

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**
**- జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్బంగా ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో ప్రత్యేక పూజలు**





**శామీర్ పేట్, నవంబర్ 23, (ప్రజాజ్యోతి)** ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ తెలిపారు. ఆదివారం నూతనంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలోని స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో బిల్వపత్రం మహావృక్షాన్ని నాటారు. ఇటీవల ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయానికి మంజూరు అయిన 50లక్షల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతంలో ఉన్న పురాతన దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలవే కాకుండా, సాంస్కృతిక పరంపరను కొనసాగించేవి అనీ, వాటిని అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతుందనీ,ప్రజల్లో ఐక్యత, సాన్నిహిత్యం మరింత బలపడుతుందనన్నారు. ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం రూపురేఖలు మార్చి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అనంతరం దేవాలయం ప్రాంగణంలో నీటి సంపు ఏర్పాటు కు కొబ్బరికాయ కొట్టి ముహూర్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనను శాలువాతో సత్కరించి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ,ఆలయ ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, బురిగళ్ళ రమేష్,ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, సీనియర్ నాయకులు గోనే మహేందర్ రెడ్డి, బండి జగన్నాథం,అఖిలేష్ రెడ్డి, బస్వారెడ్డి,వెంకట్ రమణ రెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి, పెద్ది రెడ్డి వెంకట్ రెడ్డి,తుంకి వెంకటేష్, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, దోసకాయల నర్సింలు,నవీన్ చారి,దుర్గం ప్రవీణ్, ఏ. లక్ష్మణ్, తిరుపిగళ్ల శ్రీనాథ్,జయల పాండు, పరశురాం,యాదగిరి, తధితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో కట్ట థామస్ సార్ కళాశాల ఏర్పాటు

**రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి**
**వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు**





**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే ఉద్దేశంతో కట్టా థామస్ సార్ 25 సంవత్సరాల క్రితం వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లెప్రసీ వ్యాధి అంటేనే చీదరించుకునే రోజుల్లో వారిని అక్కున చేర్చుకొని వారికోసం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీ, పసుమాములలో సొంత ఖర్చులతో ఇండ్లు కట్టించి వారి పిల్లలకు ఉచిత విద్యను అందించిన గొప్ప వ్యక్తి థామస్ అని కొనియాడారు. వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల అంటేనే క్రమశిక్షణకు మారు పేరు అని ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ విద్యను అభ్యసించిన అనేక మంది విద్యార్థిని, విద్యార్థులు గవర్నమెంట్ ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. అలాగే విద్యతోపాటు కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. తమ సహకారం ఈ కళాశాలకు ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా కళాశాల విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ ఎబినేజర్ థామస్, బోర్డు మెంబర్ ఇజ్రైయల్,సి ఎఫ్ ఓ సిఎఫ్ఓ స్వరూపకుమార్, ప్రిన్సిపల్ సునీత వినయ్, సీనియర్ లెక్చరర్ వెంకటరమణారెడ్డి, పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , పెద్ద అంబర్పేట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిద్ధెంకి కృష్ణారెడ్డి, కాంగ్రెసు పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్,శ్రీనివాస్ అడ్వకేట్,కాంగ్రెస్ నాయకులు గజ్జి శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాలడుగు నాగార్జున, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, పలు పార్టీల రాజకీయ నాయకులు, యాజమాన్యం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కార్పొరేటర్ ముద్దం





**బోయినపల్లి, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):** వెస్ట్ మారేడ్‌పల్లి పద్మశాలి కళ్యా3%%ణ మండపంలో ఆదివారం బాలాజీ ఎంక్లేవ్ నివాసి, ఓల్డ్ బోయిన్ పల్లి అనిత%–%హరిప్రసాద్ కుమార్తె ప్రవళిక , ప్రశాంత్ వివాహ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్ పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట్, నవంబర్ 23,(ప్రజాజ్యోతి)**నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఆదివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు నక్క శోభ వారి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ...ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు నిర్మించి అందించడమే రాష్ట్ర ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. అంతకు ముందు నూతనంగా జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన వజ్రెష్ యాదవ్ మొదటిసారిగా ఉద్దెమర్రి గ్రామానికి విచ్చేయడంతో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉద్దెమర్రి ప్రధాన చౌరస్తా లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూల దండ వేశారు. అనంతరం కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.

**సీఎం ప్రత్యేక నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులతో ఉద్దెమర్రి ఎస్సీ కాలనీ లో సుమారు 11లక్షల రూపాయల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు వజ్రెష్ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్, సీనియర్ నాయకులు గోనే మహేందర్ రెడ్డి ,విష్ణు వర్ధన్ గౌడ్, బండి జగన్నాథం , అఖిలేష్ రెడ్డి , బస్వారెడ్డి , వెంకట్ రమణరెడ్డి,నల్ల ప్రభాకర్ రెడ్డి,పెద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, తుంకి వెంకటేష్,రాజేంద్ర ప్రసాద్ గౌడ్, నవీన్ చారి,దుర్గం ప్రవీణ్, ఏ.లక్ష్మణ్,తిరిపిగళ్ల శ్రీనాథ్,జయల పాండు, పరశురాం,యాదగిరి, మండల సత్యా,నర్సిములు తధితరులు పాల్గొన్నారు.



# తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి - సంక్షేమ పథకాల్లో ముందుండాలి

## సామాజికవేత్త కొండపల్లి వెంకటేశ్వర్ రావు

## రెండు రాష్ట్రాలు ముఖ్యమంత్రులు అన్యోన్యంగా ఉండాలన్న కొండపల్లి మాస్టర్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 23(ప్రజా జ్యోతి)** రెండు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని...రెండు రాష్ట్రాల ప్రజలు, నాయకులు, ముఖ్య మంత్రులు అన్నదమ్ముల్లా కలిసిమెలసి ఉండాలని సామాజిక వేత్త కొండపల్లి వెంకటేశ్వర్ రావు మాస్టర్ కోరారు .పరస్పరం సహకరించుకొని 2047 లోపు తెలుగు రాష్ట్రాలు దేశంలోనే అభివృద్ధి పథంలో ముందుండాలని అన్నారు. దేశం గర్వపడే విధంగా తెలుగు ప్రజలు ఉండాలని... దేశంలోని అన్ని రాష్ట్రాలు... తెలుగు రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకో వాలని కొండపల్లి వెంకటేశ్వరరావు ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఇద్దరు ముఖ్యమంత్రులకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భగవాన్ శ్రీ సత్య బాబు సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా... రేవంత్ రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్



రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్స్ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్... బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పర్యాటకశాఖ మంత్రి కందులు దుర్గేష్ అభినందనీయులని కొండపల్లి మాస్టర్ తెలిపారు. రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా భారత స్తూపాన్ని అందించడం మంచి విషయం అన్నారు. సత్యసాయి జయంతి ఉత్సవాల్లో... రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చూసి... తెలుగు ప్రజలు ఆనందానికి గురయ్యారని కొండపల్లి వెంకటేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నాణ్యమైన ఉత్పత్తులను అమ్ముతూ ఆదర్శంగా నిలవాలి

## -మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి ఆదిభట్ల ఎస్ఐ సత్యనారాయణను కలిసిన

## -రావిరాల చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కమిటీ సభ్యులు



**మహేశ్వరం, నవంబర్ 22,(ప్రజా జ్యోతి)**నాణ్యమైన ఉత్పత్తులను అమ్ముతూ ఆదర్శంగా నిలవాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి ఆదిభట్ల ఎస్ఐ సత్యనారాయణను రావిరాల చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. రావిరాల గ్రామానికి సంబంధించిన చిరు వ్యాపారుల సంఘం కమిటీ సభ్యులు అందరూ కలిసి నూతనంగా రావిరాల చిరు వ్యాపారుల సంఘం ఏర్పడిన సందర్భంగా మర్యాదపూర్వ కలిసి వారితో వ్యాపారం సంబంధించిన అంశాలను మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి, ఆదిభట్ల ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యాపారాలు కస్టమర్లకు నమ్మకంగా ఉండే విధంగా చేయాలని కస్టమర్లను మోసం చేస్తూ వ్యాపారం చేయడం వల్ల నమ్మకం కోల్పోవడం జరుగుతుందని ప్రతి ఒక్క వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకో వాలని అన్నారు.వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నతమ నుండి సహకారం అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో రావిరాల చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సౌకుంట్ల పాండు, బోధ దామోదర్ రెడ్డి,పార్లకూర్ల వెంకటేష్, బోధ రఘుమారెడ్డి, బొడ్ల శ్రీనివాస్ గుప్తా, తూళ్ల ఉదయ్ కుమార్, దానిని సుధీర్ కుమార్, ఉప్పునూతల యాదగిరి, పిట్టల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.




# నేడే హయత్ నగర్ నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు లోని సుబ్రహ్మణ్య నగర్ కాలనీలో నేడు నూతన హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఘనంగా ప్రారంభించడం జరుగుతుందని ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ధన్వంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు విచ్చేసి ఘనంగా ప్రారంభిస్తారని,ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు విచ్చేసి పాల్గొంటారని ఆయన తెలిపారు.

# మహాదేవపురం రెడ్డి సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ



**కుత్బుల్లాపూర్ నవంబర్ 23(ప్రజా జ్యోతి )**మహదేవపురం రెడ్డి సోదర సోదరీమణుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ కార్యక్రమంలో రెడ్డి సోదరుల ఆహ్వానం మేరకు పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సోదరులందరూ ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు చేసుకుంటూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి సోదరులందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది.

# మార్వాడీలతో స్థానిక వ్యాపారులకు పెను ప్రమాదం

- మన వ్యాపారం మనమే చేసుకోవాలి
- కార్మికుల వ్యాపారాలు బలోపేతం కావడానికి స్థానికుల సహకారం అందించాలి
- చిరు వ్యాపారస్తుల యూనియన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ





**మహేశ్వరం,నవంబర్ 23,(ప్రజా జ్యోతి)** మార్వాడీలతో స్థానిక వ్యాపారులకు పెను ప్రమాదం ఏర్పడుతుందని రావిరాల గ్రామ చిరు వ్యాపారస్తుల యూనియన్ అధ్యక్షులు లక్ష్మినారాయణ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ, రావిరాల గ్రామంలో ఆదివారం వ్యాపారుల సంఘం సభ్యులు పెద్ద ర్యాలీ నిర్వహించరు. ర్యాలీలో మార్వాడీ గో బ్యాక్ అనే నినాదాలతో పాటు,మా ఐక్యతే మా బలం అనే సందేశంతో ప్రయాణించారు. అందరు వ్యాపారులు కలిసి మంచి వ్యాపారాలు చేయాలనే ఉద్దేశ్యంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార యూనియన్ అధ్యక్షులు లక్ష్మినారాయణ మాట్లాతు గ్రామం లో వందకు పైన ఉన్న దుకాణాలు నాణ్యమైన వ్యాపారం చేయాలి అని అన్నారు.స్థానిక వ్యాపారులను ప్రోచ్చహించాలని గ్రామస్థులను కోరారు. మన గ్రామస్థులు వేరే గ్రామాలకు వెళ్లి వ్యాపారం చేసె పరిస్థితులు లేకపోవడం వల్ల , అనేక ఇబ్బందులు అదుర్కోవాలసి వస్తుంది. అధిక అడ్వాన్స్ లు, రెంట్స్ కట్టే పరిస్థితిలో లేకపోవడం వల్ల సొంత గ్రామంలోనే వ్యాపారాలు చేసుకుంటున్నారు. మన గ్రామం లోని వ్యాపారాలకు అండగా ఉండలని గ్రామస్థులను కోరారు. ప్రతి గ్రామం లో మార్వాడిలు చేరి నాణ్యత లేని సరుకులు అమ్ముతు తక్కువ దరకి అముతున్నాము అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇలాంటి మోసాలను ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక వ్యాపారస్తులు వ్యాపారాలు బలోపేతం కావడానికి స్థానిక ప్రజలు స్థానికులు సహకరించాలని కోరారు.ర్యాలీ లో పాల్గొన్న ప్రతి సభ్యునికి పేరుపేరునా ధన్యవాదలు తెలిపారు.

## బోయిన్‌పల్లి శ్మశాన వాటికను మోడల్ శ్మశానంగా అభివృద్ధి చేయనున్న ఎమ్మెల్యే

**- బోయిన్ పల్లి స్మశాన వాటికకు 50 లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే**



**బోయిన్‌పల్లి, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి చిన్న తోకట్టలోని జీఎమ్ అంజయ్య శ్మశాన వాటిక అభివృద్ధి కోసం సంక్షేమ సంఘం సభ్యులు శనివారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్మశాన వాటికను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మొదటిదశగా ఎమ్మెల్యే నిధుల నుండి 50 లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే పనులు ప్రారంభించి, అత్యంత వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. స్థానికులు ఎమ్మెల్యే నిర్ణయాన్ని అభినందించారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**యాలాల్ నవంబర్ 23 ప్రజా జ్యోతి** ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాలాల మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని అగ్గనూరు గ్రామానికి చెందిన సమీర్ ఖాన్ అదే గ్రామానికి చెందిన అరుణ్ గౌడ్ తో శనివారం సాయంత్రం 4-30 నిమిషాల సమయంలో గ్రామానికి సమీపంలో ఉన్న నాగుల కుంట వద్ద ఇరువురు ఘర్షణ పడ్డారు. సమీర్ ఖాన్ వద్ద ఉన్న బైక్ ని అరుణ్ కుమార్ తీసుకువెళ్లగా తనకు అవమానం జరిగిందని సమీర్ ఖాన్ బాధపడుతూ ఇంటికి వెళ్లిన తర్వాత మనస్థాపాన్ని గురై ఆదివారం ఉదయం 9-30 నిమిషాల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకోగా మృతుని తల్లి, చిన్నాన్న విషయాన్ని గమనించి తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నేడు పాదయాత్ర పాల్గోనున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**పరిగి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా పాదయాత్రను నిర్వహిస్తోంది. ఈ రోజు ఉదయం 9 గంటలకు జాతీయ జెండాలతో ప్రారంభమయ్యే ఈ పాదయాత్రలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనున్నట్లు ఉత్సవాల జిల్లా కన్వీనర్ వేముల పెంటయ్య గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయవాదులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, వ్యాపారవేత్తలు, క్రీడాకారులు, విద్యార్థులుకుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గం కొత్తపల్లి,మద్దూరు,దౌల్తాబాద్ కొడంగల్, బొంరాస్ పేట మండలాల్లోని వివిధ వివాహ శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరును ఆశీం-ర్వదించినా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు బి ఆర్ ఏస్ నాయకులు కార్యకర్తలు తదితరులు వారి వెంట ఉన్నారు.

# ఆడపడుచుల ఆత్మగౌరవం కాపాడడానికే ఇందిరమ్మ చీరల పంపిణీ,

**- మండల పరిధిలోని నాగసముందర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ,**
**- కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం,**
**- ప్రతి మహిళకు చీర అందేలా బాధ్యత తీసుకుంటాం,**
**- వికారాబాద్ నియోజకవర్గం మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహ్మాద్ లాల్ హమ్మద్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేష్.**



**ధారూర్ నవంబర్ 23( ప్రజా జ్యోతి)**
మహిళల అత్మ గౌరవాన్ని కాపాడడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని వికారాబాద్ నియోజకవర్గం మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ లాల్ హమ్మద్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేష్ అన్నారు. ఆదివారం నాడు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచుల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ఇందిరా మహిళా శక్తి పథకంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన చీరలలో నాణ్యత లేవని మహిళలు కట్టుకోలేక పంట పోలాలకు కంచెగా ఉపయోగించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్లలో చేనేత కార్మికుల ద్వారా వారికి ఉపాధి కల్పిస్తూ ఇందిరమ్మ చీరలను తయారు చేసి మహిళలకు ఆత్మగౌరవంగా రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో నిరుపేద ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందని చెప్పిందే చేసే ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. మహిళ బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీర అందే విధంగా బాధ్యత తీసుకుంటామని అన్నారు. గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడంలో ఐకెపి అధికారులు పూర్తి బాధ్యత వహించి ఎలాంటి గందరగోళం లేకుండా, మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కాకుండా పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మామిళ్ళ యాదమ్మ, పార్టీ సీనియర్ నాయకులు బి,మల్లరెడ్డి. దొంద్రంపల్లి శ్రీనివాస్. రాజరత్నం. యువ నాయకులు లక్ష్మణ్. జబ్బర్. రాజు. గ్రామ పొదుపు సంఘాల మహిళలు, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణ.క్రమశిక్షణ.ఏకాగ్రత కు కరాటే ఎంతో ఉపయోగపడుతుంది

**-ధారూర్ ఎస్ఐ. రాఘవేందర్**



**ధారూర్ నవంబర్ 23( ప్రజా జ్యోతి)** అత్యవసర పరిస్థితులలో మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి కరాటే ఎంతో ఉపయో గపడుతుందని బాలికలకు మహిళలకు కరాటే చాలా అవసరం పడుతుందని కరాటే శారీరక మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని ఆత్మరక్షణతోపాటు క్రమశిక్షణ ఏకాగ్రత ఆత్మవిశ్వాసం శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని శరీరాన్ని బలోపేతం చేయడంతో పాటు ఓర్పును పెంచి మానసిక ప్రశాంతతను అందిస్తుందని చదువుతోపాటు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని ధారూర్ ఎస్ఐ . రాఘవేందర్. అన్నారు. మండల కేంద్రంలోని జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ ను నిర్వాహకులు మాస్టర్ మధు స్థానిక ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధారూర్ ఎస్ఐ రాఘవేందర్. పాల్గొని మాట్లాడుతూ .....చదువుతోపాటు కరాటే ముఖ్యంగా బాలికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని దీనికి కృషి చేస్తున్న కరాటే మాస్టర్ మధు కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధారూర్ గ్రామ మాజీ సర్పంచ్ చంద్రమౌళి. సీనియర్ మాస్టర్లు శేఖర్ గౌడ్. నజీముద్దీన్. ఫిరోజ్ పాల్గొన్నారు.




## ఘనంగా భగవాన్ పుట్టపర్తి సాయిబాబా 100వ జన్మదినోత్సవం:

**కొడంగల్ నవంబర్ 23 ప్రజా జ్యోతి న్యూస్ :** భగవాన్ శ్రీ పుట్టపర్తి సాయి బాబా 100లి వందవ జన్మదినం సందర్భంగా కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ ఆర్ మధు సుధన్ యాదవ్ కొడంగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మన్ వాణిశ్రీ యాదవ్ నివాసం లో భగవాన్ పుట్టపర్తి సాయిబాబా వందవ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . భగవాన్ పుట్టపర్తి సాయిబాబా 100 జన్మ దినోత్సవ పురస్కరించుకొని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమం లో ప్రత్యేక పూజలు జరిపారు . కార్యక్రమంలో అన్నపూర్ణ, రాహుల్ యాదవ్,, కోట్ల యాదగిరి, వాడిచర్ల శ్రీనివాస్ గౌడ్,, కోట్ల మైపాల్ ముదిరాజ్,, లగచెర్ల సురేష్ ముదిరాజ్,,మెట్ల కుంట రవిగౌడ్,, ఎనికేపల్లి రవీందర్ గౌడ్,, తోక ఆశప్ప,, శ్రీనివాస్ నాయక్,, బండి గోపాల్,,నస్కాన్ పల్లి చెంద్రప్ప,,సాయి రెడ్డిరవీంద్ర చారీ, రవీందర్ గౌడ్, , లిశివారెడ్డి,విగ్నేష్, అమ్మి భాయి, అక్షిత,తదితరులు లోపాల్గొన్నారు



# భూగర్భ జలాలు కలుషితం!

-భావితరాలకు శాపంగా మారిన వైనం
-డబ్బుల ఆశలతో అనుమతులు ఇచ్చారు.
-గ్రామీణ ప్రజలకు రోదన మిగిల్చారు
-పొలంలో బోరు తవ్వకంతో బయటపడ్డ కెమికలు నీళ్లు
-బట్టబయలైన అధికారుల నిర్లక్ష్యం







**తాండూరు నవంబర్ 23 ప్రజా జ్యోతి : –** జిప్సం కంపెనీల నిర్వహణతో ఆ గ్రామాలకు శాపంగా మారింది. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గుంత బాస్ పల్లి,మిట్టబాస్ పల్లి గ్రామాల సమీపములో రెండేళ్ళ క్రితం ఇండస్ కేమ్ అనే పేరుతో జిప్సమ్ కంపెనీ ని నెలకొల్పి సుమారు రెండు సంవత్సరాలకు పైగా కొనసాగించారు. ఆయా గ్రామాల రైతులు, స్థానిక ప్రజలు వ్యతిరేకంగా పోరాడటం చేయడంతో ఆ కంపెనీ నిర్వాహకులు వెనక్కితగ్గినట్లే తగ్గి గుట్టు చప్పుడు కాకుండా కొనసాగించారు. ఇలా కొనసాగే క్రమంలోనే కంపెనీలో అగ్ని ప్రమాదం సంబవించి పూర్తిగా ఆ కంపెనీ నేలమట్టం కావడంతో ఆ కంపెనీ మూతపడ్డది. అప్పటివరకు కొనసాగిన జిప్సం కంపెనీ ద్వారా వెలువడిన వ్యర్థపు కెమికల్ నీళ్లు భూగర్భ జలాలలోకి వదలడం కారణంగా సుమారు వందల అడుగుల లోతుకు ఆ విషపు నీళ్లు దూసుకుపోయాయి. ఇదంతా కూడా భూగర్భ జల వనరుల శాఖ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం అని చెప్పాలి. ఆదివారం రోజు మండలంలోని గుంతబాప్పల్లీ గ్రామానికి మాజీ సర్పంచ్ జగదీష్ వ్యవసాయ పొలం సర్వే నంబర్ 7 లో ఉన్న 6 ఎకరాల విస్తీర్ణంలోని పొలంలో పంటల సాగు కోసం బోరు వేయించారు. ఇది సుమారు 360 (పీట్లు) అడుగుల లోతు తవ్వరు దీంతో భూగర్భ జలాలు పైకి ఊబికిన సమయంలో ఆ నీళ్లు మొత్తం కెమికల్ వాసన నల్లని కలర్ రూపంలో బయటికి రావడంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆ రైతు ఇదేంటని వాసన చూడగా దుర్వాసనతో కంపెనీలోని వ్యర్థపు ఆయిల్ నీళ్లు దర్శనమిచ్చాయ్. దీంతో చేసేది లేక బోరు తవ్వకం నిలిపివేసినట్లు చెప్పారు. ఇట్టి విషయాన్ని అధికారులు పరిశీలన చేసి సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాడు.

## హయత్ నగర్ సైదా పైల్స్ క్లినిక్ నిర్వాహకుడు సాహిల్ పై చర్య తీసుకోండి

### విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించి తన కుమారుడి మృతికి కారణమంటూ ఆరోపణ
### హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో బాధితుల ఫిర్యాదు

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** ఫైల్స్ వ్యాధి చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్తే వైద్య చికిత్సలో నిర్లక్ష్యం ప్రదర్శించి తన కుమారుడి మృతికి కారణమైన హయత్ నగర్ సైదా ఫైల్స్ క్లినిక్ నిర్వాహకుడిపై తగు చర్యలు తీసుకోవాలంటూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేశారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ అందించిన వివరాల మేరకు మేడ్చల్ జిల్లా మల్లాపూర్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన చెందిన చెమ్మ శ్రీను కుమారుడు చెమ్మ రవితేజ(17)ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అతడు కొద్ది కాలంగా ఫైల్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. రవితేజ తల్లిదండ్రులు ఫైల్స్ చికిత్స కోసం ఈనెల 11న హయత్ నగర్ లోని సైదా ఫైల్స్ క్లినిక్ తీసుకువచ్చారు. అక్కడ సాహిల్ అతడిని పరీక్షించి శస్త్ర చికిత్స చేయాలని ఏదైనా సమస్య తలెత్తితే తిరిగి రావాలని సూచించాడు. ఆ రాత్రి అక్కడే ఉన్న వారు మనుసటి రోజు ఇంటికి వెళ్ళిపోయారు. అనంతరం తమ కుమారుడు తీవ్ర రక్తస్రావంతో బాధపడుతుండడంతో మరుసటి రోజు తిరిగి ఆసుపత్రికి చేరుకున్నారు. ఆ రోజు నుండి ప్రతిరోజు ఉదయం ఆసుపత్రికి తీసుకురావడం తిరిగి సాయంత్రం వాళ్ల ఊరికి వెళ్లిపోవడం జరుగుతుంది. ఈ క్రమంలో ఈ నెల 21న రవితేజకు తీవ్రంగా జ్వరం రావడంతో తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు. అతని పరీక్షించిన డాక్టర్ పరిస్థితి విషమంగా ఉందని చైతన్యపురి లోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చైతన్యపురిలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ కొద్ది రోజులు చికిత్స తీసుకుని అనంతరం ఎల్ బి నగర్ లోని రష్ కేర్ ఆస్పత్రికి తరలించారు. ఈనెల 22న పరిస్థితి విషమంగా ఉందంటూ పెద్ద ఆసుపత్రికి తరలించాలంటూ సూచించడంతో నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రవితేజను పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లుగా తెలిపారు. వైద్య చికిత్సలో నిర్లక్ష్యం ప్రదర్శించి తమ కుమారుడి మృతికి కారణమైన హయత్ నగర్ సైదా ఫైల్స్ క్లినిక్ నిర్వాహకుడు సాహిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ రవితేజ తల్లిదండ్రులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ తెలిపారు.

## ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది

### - ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
### - ఇన్ముల్ నార్వలో విజయ్ చంద్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం

**నందిగామ, నవంబర్ 23(ప్రజాజ్యోతి):** ప్రజల ఆరోగ్యం బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు గ్రామీణ ప్రాంతంలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నార్వ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ్ చంద్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన పారదర్శకమైన వైద్య అందించాలని యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు %ూ%.గోపాల్ నాయక్,శ్యామ్ రెడ్డి, శివ చారి,పెంటోన్నోల్ల గణేష్,సతీష్ గుప్త,డీలర్ కుమార్,రమేష్ యాదవ్, బాలరాజ్, మల్లేష్, రవి ముదిరాజ్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## డిసిసి అధ్యక్షుడు ధారా సింగపూర్ ఘన సన్మానం

### -శుభాకాంక్షలు చెప్పిన డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు నవంబర్ 23 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాదవ్ దారాసింగ్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్ ఘనంగా సన్మానిచారు. తాండూరు పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ సంపత్ కుమార్ శాలువా పూలములతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన నాయకుడిగా ఉంటు ఆటో ప్రజాసేవకు, ఎటు పార్టీ సేవకు ఎన్నో ఏండ్లు చెవులు అందించిన నాయకుడుగా పేరు సంపాదించారని చెప్పారు. వికారాబాద్ జిల్లాలోని అత్యంత కీలకమైన పార్టీ పదవిని అప్పగించడంలో కూడా ఆయనపై మరింత బాధ్యతలు పెంచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లింగదల్లి రవికుమార్, సీనియర్ నాయకులు కోర్వార్ నగేష్,యువనాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు దార సింగ్ కు శుభాకాంక్షలు చెప్పారు.

## డిఎస్పిని సన్మానించిన క్రిస్టియన్ మైనార్టీ నాయకుడు



**తాండూరు నవంబర్ 23 ప్రజా జ్యోతి :–** తాండూరు డిఎస్పి గా బాధ్యతలు చేపట్టిన నర్సింగ్ యాదయ్యను తాండూర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ నాయకుడు కిరణ్ రోనాల్డ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలతోపాటు వివిధ మతాలు రాజకీయ నాయకులు అందరు కూడా పోలీస్ లకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలు కాపాడడంలో అందరికి కూడ బాధ్యత ఉంటుందని గుర్తు చేశారు.

## బోయిన్‌పల్లి శ్మశాన వాటికను మోడల్ శ్మశానంగా అభివృద్ధి చేయనున్న ఎమ్మెల్యే.

### బోయిన్ పల్లి స్మశాన వాటికకు 50 లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే.



**బోయిన్‌పల్లి, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి చిన్న తోకట్టలోని జీఎమ్ అంజయ్య శ్మశాన వాటిక అభివృద్ధి కోసం సంక్షేమ సంఘం సభ్యులు శనివారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్మశాన వాటికను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మొదటిదశగా ఎమ్మెల్యే నిధుల నుండి 50 లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే పనులు ప్రారంభించి, అత్యంత వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు.
స్థానికులు ఎమ్మెల్యే నిర్ణయాన్ని అభినందించారు.